

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 194 పేజీలు - 08 వెల - 05/- శనివారం 11-07-2026


## సర్ ప్రక్రియ 3 నెలలు పొడిగించాలి..సిపిఐ .




## చమురు డిపోలపై ఉక్రెయిన్ దాడులు

● ఉక్రెయిన్ దాడుల్లో రష్యాలోని ఆరు చమురు డిపోలు ధ్వంసం ● రష్యాలోని పలు ప్రాంతాల్లో తీవ్ర ఇంధన కొరత ● 73 ఉక్రేనియన్ డ్రోన్లను కూల్చేశామన్న రష్యా ● 72 ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డుకున్నామన్న ఉక్రెయిన్

మిగతాది 2లో



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజయ్.. 32 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

● కరూర్ తొక్కిసలాట బాధితులకు నియామక పత్రాలు అందించిన ముఖ్యమంత్రి ● బాధితుల కష్టాలు చూసి భావోద్వేగానికి గురైన ముఖ్యమంత్రి ● బాధితుల స్మారకార్థం మెమోరియల్ నిర్మిస్తామని ప్రకటన ● కొనసాగుతున్న సీబీఐ విచారణ, ప్రతిపక్షాల విమర్శలు

మిగతాది 2లో



గతేడాది టీవీకే ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పరామర్శించారు. ఈ దుర్ఘటన జరిగి దాదాపు ఏడాది పూర్తవుతోంది.






## కేబినెట్ నిర్ణయాలు.. సోషల్ మీడియాపై ఫోకస్

సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

● రూ.31,431 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం
● అమరావతిలో భూములిచ్చిన రైతులకు వార్షిక కౌలు పెంపు.. కీలక నిర్ణయం
● ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
●రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు సరికొత్త విధానానికి గ్రీన్ సిగ్నల్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాష్ట్ర ఆర్థిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, అమరావతి నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు, సోషల్ మీడియా నియంత్రణ వంటి అనేక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న ప్రభుత్వం, దానిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోబోతోందని ఆయన స్పష్టం చేశారు.

### సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉక్కుపాదం

సమాజానికి సోషల్ మీడియా దుర్వినియోగం ఒక రోగంలా పరిణమించిందని, దాని వల్ల మేలు కంటే కీడే ఎక్కువగా జరుగుతోందని కేబినెట్ అభిప్రాయపడింది. వ్యక్తిత్వ హననం, ప్రభుత్వాలపై అబద్ధపు ప్రచారం, మహిళలను కించపరచడం వంటివి శ్రుతిమించుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో అనైతిక కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి పార్థసారథి తెలిపారు.

మిగతాది 2లో

## 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు: సీఎం

అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి

- 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం జోస్యం
- పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని వివరణ
- జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే బీఆర్ఎస్‌కు సవాల్
- కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తే గ్రామాలు కొట్టుకుపోతాయని వెల్లడి



2028 డిసెంబర్‌లో ఎన్నికలు జరగవని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని అన్నారు. 182 స్థానాల్లో కనీసం 117 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి రెండోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని తాము ముందే చెప్పి చేసి చూపించామని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో శుక్రవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

## జేఎన్‌టీయూ స్నాతకోత్సవం విజయనగరంలోనే జరపాలి

విశాఖ ఆంధ్ర యూనివర్శిటీలో నిర్వహించాలనుకోవడం సరికాదని వ్యాఖ్య



- జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం వేదికను మార్చొద్దన్న బొత్స
- విజయనగరం జిల్లాలోనే నిర్వహించాలని గవర్నర్‌కు విన్నపం

**గవర్నర్‌కు బొత్స లేఖ**

విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం వేదికను మార్చాలన్న నిర్ణయంపై ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో కాకుండా విజయనగరంలోనే నిర్వహించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆయన ఒక లేఖ రాశారు.

మిగతాది 2లో

## ఆసీస్ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ప్రధాని మోదీ అరుదైన కానుక..

20 ఏళ్ల నాటి జ్ఞాపకం



- స్టీవ్ వాకు 20 ఏళ్ల నాటి ఫొటోను బహూకరించిన ప్రధాని మోదీ
- ఆసీస్ ప్రధానితో కలిసి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పర్యటన
- చెన్నైలో తొలిసారిగా బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ నిర్వహణకు నిర్ణయం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఆస్ట్రేలియా పర్యటనలో ఆ దేశ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ఓ అరుదైన కానుకను అందజేసి ఆశ్చర్యపరిచారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం తామిద్దరూ తొలిసారి కలుసుకున్నప్పటి మధుర స్మృతిని గుర్తు చేస్తూ, ఆ ఫొటోను ఫ్రేమ్ చేయించి శుక్రవారం ఆయనకు బహూకరించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)ను సందర్శించిన సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది

మిగతాది 2లో




## హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

● పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావు కుంగిపోయే ప్రాజెక్టులు కట్టారన్న మహేశ్ గౌడ్ ● ఇప్పుడు ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని వ్యాఖ్య ● ఈటల బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా ఉందని ఎద్దేవా



## ఏపీలో పెట్టుబడులకు కొరియా సంస్థల సానుకూలత.

- దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్
- నాయుడుపేటలో రూ.1,595 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేయనున్న షిన్‌హ్యూప్
- ఈ ప్లాంట్ ద్వారా 2,170 మందికి ఉద్యోగ అవకాశాలు
- శ్రీసిటీలో ఈవీ విడిభాగాల యూనిట్ ఏర్పాటు చేయాలని మోటివ్‌లింక్‌కు విజ్ఞప్తి
- ఏపీలో ఎండ్-టు-ఎండ్ పీసీబీ క్లస్టర్ ఏర్పాటుకు సహకరించాలని కోరిన లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ హబ్‌గా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సియోల్‌లో ప్రముఖ ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ సంస్థలైన మోటివ్‌లింక్, షిన్‌హ్యూప్ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యాలతో ఆయన కీలక సమావేశాలు నిర్వహించారు. ఏపీలో తయారీ యూనిట్లు స్థాపించి, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు.

మిగతాది 2లో

## పేదల ఆరోగ్యంతో ఆడుకుంటే ఊరుకోం

: చల్లూరు పీహెచ్‌సీ తనిఖీల్లో కౌశిక్ రెడ్డి హెచ్చరిక




● వీణవంక మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కౌశిక్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు ● అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రి దారుణంగా తయారయిందని మండిపాటు ● సగం మంది సిబ్బంది డిప్యుటేషన్ పై వేరే ప్రాంతాల్లో పని చేస్తున్నారన్న ఎమ్మెల్యే

ప్రభుత్వ వైద్యంపై ఆధారపడే పేద ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేవని, సిబ్బంది కొరతతో వైద్యం అందడం లేదని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చియని ఆయన తెలిపారు.

# కేబినెట్ నిర్ణయాలు.. సోషల్ మీడియాపై ఫోకస్

ఒక రోగంలా పరిణమించిందని, దాని వల్ల మేలు కంటే కీడే ఎక్కువగా జరుగుతోందని కేబినెట్ అభిప్రాయపడింది. వ్యక్తిత్వ హననం, ప్రభుత్వాలపై అబద్ధపు ప్రచారం, మహిళలను కించపరచడం వంటివి శ్రుతిమించుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో అనైతిక కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి పార్థసారథి తెలిపారు. దీని కోసం కొన్ని కీలక చర్యలను కేబినెట్ ఆమోదించిందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఒక 'సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్' ఏర్పాటు.

**దుర్వినియోగం, విద్వేష ప్రచారాలను అరికట్టేందుకు 'రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు.**

విద్వేషాలు వ్యాప్తి చేసే హ్యాండిల్స్‌ను గుర్తించడానికి ఆధునిక ఫారెన్సిక్ టూల్స్ కొనుగోలుకు నిధులు.

సోషల్ మీడియా కేసుల దర్యాప్తుపై ఎస్‌హెచ్‌ఓలకు ప్రత్యేక శిక్షణ, సైబర్ పరిజ్ఞానం ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ల (పీపీల) నియామకం.

ఇతర దేశాల్లోని చట్టాలను అధ్యయనం చేసి, అవసరమైతే ప్రత్యేక చట్టం తీసుకురావడంపై పరిశీలన.

**భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్**

రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 13 ప్రాజెక్టులకు సంబంధించి రూ.31,431 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటి ద్వారా రాష్ట్రంలో 31,431 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

తిరుపతి జిల్లా శ్రీసిటీలో మాండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1801 కోట్లతో ఏర్పాటు చేయనున్న చాక్లెట్ తయారీ యూనిట్ వీటన్నింటిలో ముఖ్యమైనది. ఈ యూనిట్ ద్వారా దేశంలోనే కోకో వినియోగించి చాక్లెట్లు తయారు చేయడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానానికి చేరుకుంటుందని మంత్రి వివరించారు. అలాగే వేస్ట్ ఆయిల్స్‌ను ఏవియేషన్ ఫ్యూయల్‌గా మార్చేందుకు ఎస్ఏఎఫ్ఎఫ్ ఇండియా ఏర్పాటు చేయనున్న పరిశ్రమకు కూడా ఆమోదం తెలిపారు.

**అమరావతిపై కీలక నిర్ణయాలు**

అమరావతికి సంబంధించి కేబినెట్ పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. రాజధానిలో భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పిస్తూ వార్షిక కౌలును పెంచింది. జూన్ 12, 2024 తర్వాత ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూములు ఇచ్చిన రైతులకు ఈ పెంపు వర్తిస్తుంది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30,000 నుంచి రూ.40,000కు, జరీబు భూములకు రూ.50,000 నుంచి రూ.60,000కు వార్షిక కౌలును పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీరికి 10 సంవత్సరాల పాటు ఈ కౌలు చెల్లిస్తారు. అలాగే, గ్రామ కంఠాల్లో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే నెలవారీ పరిహారాన్ని రూ.5,000 నుంచి రూ.10,000కు పెంచుతూ 12 నెలల పాటు అందించాలని తీర్మానించారు. వీటితో పాటు, అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ వంటి సంస్థలకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు. ముఖ్యంగా, నేషనల్ ఫిషరీస్ బోర్డు ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో అక్వేరియం, ఆర్నమెంటల్ ఫిష్ బ్రీడింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది.

**విద్యారంగానికి పెద్దపీట**

సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు మూడు "సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని విశాఖపట్నం, నెల్లూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏర్పాటు చేస్తారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన శిక్షణ ఇచ్చి, పేద విద్యార్థులను ఐఐటీలు, ఐఐఎంలలో సీట్లు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి పార్థసారథి తెలిపారు.

**టూరిజం ప్రోత్సాహానికి కొత్త పాలసీ**

ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో సంగీత కచేరీలు (జశీఅషవత్రీం), కార్నివాల్స్ వంటి భారీ ఈవెంట్లను నిర్వహించే వారికి 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' కింద ఆర్థిక సహాయం అందించనుంది. 20,000 మంది లోపు హాజరైతే రూ.2 కోట్లు, 20,000 నుంచి 50,000 మధ్య హాజరైతే రూ.5 కోట్లు, 50,000 దాటితే రూ.5 కోట్ల వరకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తుంది. దీనికి తోడు, ప్రభుత్వ ఆధీనంలోని పెద్ద మైదానాలను ఉచితంగా వాడుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తుంది.

**సాగునీటి ప్రాజెక్టులు, జల సంరక్షణ**

సాగు, తాగునీటి ప్రాజెక్టులపై కేబినెట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. పెద్దగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఐదుసార్లు టెండర్లు విఫలమైన నేపథ్యంలో, 14.88 శాతం ఎక్కువకు కోట్ చేసిన టెండర్‌ను ఆమోదించింది. కుప్పం బ్రాంచ్ కెనాల్ నుంచి చెరువులకు నీటిని అందించే పనులకు రూ.67.98 కోట్లకు పరిపాలన ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా 'జలధార' కార్యక్రమం పురోగతిని సమీక్షించాలని, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తాగునీరు, పశుగ్రాసంపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గుంటూరు జిల్లా పుల్లడిగుంట గ్రామంలో దశాబ్దాలుగా నివసిస్తున్న 200 కుటుంబాలకు ఊరట కల్పిస్తూ, వారు నివసిస్తున్న 10.16 ఎకరాల 'తోపు పోరంబోకు' భూమిని పట్టా భూమిగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఇలాంటి భూ వర్గీకరణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వేలాది కుటుంబాలకు న్యాయం చేస్తామని, మార్చి 2027 నాటికి పరిష్కరించగల అన్ని రెవెన్యూ సమస్యలను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారని మంత్రి పేర్కొన్నారు.

**మరికొన్ని ముఖ్యమైన ఆమోదాలు**

అనంతపురం, మంగళగిరి, రాయదుర్గంలో టీడీపీ కార్యాలయాల నిర్మాణానికి భూమి కేటాయింపు.

విశాఖపట్నంలో ఎన్ఐఏ కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు.

రైతుల నుంచి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ విత్తనాల కోసం ఎన్‌సిడిసి నుంచి రూ.1800 కోట్ల రుణం సమీకరణ. తిరుపతి సమీపంలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు భూ కేటాయింపు.

**హైకోర్టులో ఒక రిజిస్ట్రార్ పోస్టు మంజూరు.**

కాగా, ఈ కేబినెట్ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ గైర్హాజరయ్యారు. పవన్ భుజం శస్త్రచికిత్స కోసం ముంబై వెళ్లనున్న నేపథ్యంలో ఆయన నేటి సమావేశానికి దూరంగా ఉన్నారు. ఇక, ఐటీ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ ప్రస్తుతం దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే.

# ఏపీలో పెట్టుబడులకు కొరియా సంస్థల సానుకూలత.

**నాయుడుపేటలో షిన్‌హ్యూప్ భారీ పెట్టుబడి**

ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల (పీసీబీ) తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన షిన్‌హ్యూప్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్ టేహూ కిమ్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో రూ.1,595 కోట్ల భారీ పెట్టుబడితో తమ సంస్థ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఈ సందర్భంగా టేహూ కిమ్ ప్రకటించారు. ఈవీ/ఆటో, హెల్త్‌కేర్, స్మార్ట్ మీటరింగ్ రంగాలకు అవసరమైన పీసీబీలు, సీసీఎల్, ఈఎంఎస్‌లను ఇక్కడ తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 2,170 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు. ఏపీని తమ తయారీ కేంద్రంగా ఎంచుకున్నందుకు షిన్‌హ్యూప్ యాజమాన్యానికి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. నాయుడుపేట వద్ద ఇప్పటికే అభివృద్ధి చేసిన పీసీబీ ఎకోసిస్టమ్‌లో సిర్మా, జెట్‌వర్క్, ఎపిటోమ్, సిప్సా టెక్ వంటి నాలుగు కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఏపీలో ఒక ఎండ్-టు-ఎండ్ పీసీబీ క్లస్టర్‌ను నిర్మించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని షిన్‌హ్యూప్‌ను కోరారు. ఈ ప్రతిపాదనను సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టేహూ కిమ్ హామీ ఇచ్చారు.

**శ్రీసిటీకి మోటివ్‌లింక్‌ను ఆహ్వానించిన లోకేశ్**

ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ మోటివ్‌లింక్ సీఈవో కిమ్ కి-హాన్‌తో కూడా మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. శ్రీసిటీలో ఈవీ విడిభాగాలు, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్స్, ఇతర మాగ్నెటిక్స్ కాంపొనెంట్స్ తయారుచేసే యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, లాజిస్టిక్స్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు శ్రీసిటీలో సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఇప్పటికే శ్రీసిటీలో ఎంసీఎన్ఈఎక్స్, సోలమ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వంటి కొరియన్ కంపెనీలు విజయవంతంగా పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. దీనిపై స్పందించిన మోటివ్‌లింక్ సీఈవో కిమ్ కి-హాన్, తమ సంస్థ ఇప్పటికే భారత్‌లో అడుగుపెట్టిందని తెలిపారు. తమిళనాడులోని చెన్నైలో స్టెర్లింగ్ టూల్స్‌తో కలిసి ఒక జాయింట్ వెంచర్‌ను, శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ ఆటో క్లస్టర్‌లో తమ తొలి స్వతంత్ర ప్లాంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన మంత్రి లోకేశ్‌కు హామీ ఇచ్చారు. మొత్తం మీద లోకేశ్ కొరియా పర్యటన ఏపీకి కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో సానుకూల ఫలితాలనిస్తోంది.

# చమురు డిపోలపై ఉక్రెయిన్ దాడులు

రష్యా ఆర్థిక జీవనాడి అయిన చమురు శుద్ధి కర్మాగారాలు, ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఉక్రెయిన్ తన డ్రోన్ దాడులను ముమ్మరం చేసింది. రష్యాలోని స్టావ్‌రోపోల్, ట్వెర్, ఉఫా ప్రాంతాలతో పాటు క్రిమియాలోని కీలక చమురు పంపింగ్ స్టేషన్‌లను తమ దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. యుద్ధాన్ని ముగించడానికి మాస్కో నిరాకరిస్తుండడం వల్లే ఈ దాడులు పెంచామని, రష్యా వెనక్కి తగ్గే వరకు ప్రతిరోజూ అక్కడ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తామని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి నుంచి ఈ తెల్లవారుజాము వరకు కొనసాగిన ఈ దాడుల్లో రష్యాలోని దాదాపు ఆరు చమురు డిపోలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అజోవ్ సముద్రంలోని రెండు చమురు ట్యాంకర్లపై కూడా డ్రోన్లు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల ప్రభావంతో రష్యాలోని పలు ప్రాంతాల్లో తీవ్ర పెట్రోల్ కొరత ఏర్పడింది. ఇంధనం కోసం వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. తాము 73 ఉక్రేనియన్ డ్రోన్‌లను కూల్చివేశామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మరోవైపు, నిన్న రాత్రి రష్యా దళాలు తమపై ప్రయోగించిన 94 డ్రోన్‌లు, రెండు బాలిస్టిక్ క్షిపణులలో 72 డ్రోన్‌లను సమర్థవంతంగా అడ్డుకున్నామని ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. ఈ పరస్పర దాడులతో ఇరు దేశాల మధ్య యుద్ధం సరికొత్త స్థాయికి చేరింది.

# ఆసీస్ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ప్రధాని మోదీ అరుదైన కానుక..



నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్టీవ్ వా ఆయనతో భేటీ అయ్యారు. ఆనాటి స్మృతులను నెమరువేసుకుంటూ ప్రధాని మోదీ అందించిన ఈ వ్యక్తిగత బహుమతికి స్టీవ్ వా మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు యువ క్రీడాకారులతో సంభాషించారు. క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్న అథ్లెట్లను వారు ఉత్సాహపరిచారు. ఇదే వేదికపై 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను కూడా ఆవిష్కరించారు. ఈ పర్యటన సందర్భంగా క్రికెట్ ప్రేమికులకు మరో తీపి కబురు అందింది. 2026-27 బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) సీజన్ ప్రారంభ మ్యాచ్‌ను చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో నిర్వహించనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య ఈ పోరు సాగనుంది. ఆస్ట్రేలియా గడ్డ వెలుపల బీబీఎల్ మ్యాచ్ నిర్వహించడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజయ్.. 32 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

కరూర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, బాధిత కుటుంబాల్లోని అర్హులైన 32 మందికి వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను కేటాయించారు. ఇందులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు ఎస్పీ కార్యాలయంలోని వివిధ విభాగాల్లో నియామకాలు జరిగాయి. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో ముఖ్యమంత్రి విజయ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, తమ గోడు విని ఆయన కంటతడి పెట్టుకున్నారని బాధితురాలు ధనలక్ష్మి పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో భర్తను కోల్పోయిన నివేదిక అనే మహిళకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం లభించగా, ఈ నియామకం తమ కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 10 లక్షల పరిహారం అందజేయగా, టీవీకే పార్టీ తరఫున ఒక్కో కుటుంబానికి రూ. 20 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట ఘటన తన జీవితంలో ఒక మాయని గాయమని, అత్యంత బాధాకరమైన అనుభవమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ర్యాలీలో పోలీసుల భద్రతా ఏర్పాట్లను విశ్వసించానని, అయితే జన నియంత్రణలో వైఫల్యాలు ఎందుకు చోటుచేసుకున్నాయన్న అంశంపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మృతుల జ్ఞాపకార్థం పార్టీ తరఫున ఒక స్మారక చిహ్నాన్ని నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## డిసెంబర్‌లో స్వదేశానికి వెళతాను..

ఇంటర్నెట్ డెస్క్: డిసెంబర్‌లో తాను స్వదేశానికి తిరిగెళ్లాలని అనుకుంటున్నట్టు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, ఆవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా తాజాగా తెలిపారు. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు అనంతరం షేక్ హసీనాతో పాటు పలువురు ఆవామీ లీగ్ నేతలు భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. హింసాత్మక నిరసనల నేపథ్యంలో ఆమె దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఈ నిరసనల్లో సంభవించిన మరణాలకు షేక్ హసీనా బాధ్యురాలని నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రైబ్యునల్ తేల్చింది. ఆమెకు మరణ శిక్ష కూడా విధించింది. అప్పటి హోం మంత్రికి కూడా మరణ శిక్షను ఖరారు చేసింది. తాను మళ్లీ బంగ్లాదేశ్ వెళ్లాలనుకుంటున్నట్టు షేక్ హసీనా తాజాగా తెలిపారు. బహిష్కరణకు గురైన ఇతర ఆవామీ లీగ్ నేతలు కూడా స్వదేశానికి వెళతారని చెప్పారు. బంగ్లాదేశ్‌లో కోర్టు ముందు లొంగిపోతానని ఆమె చెప్పారు. అధికారులు తనను అరెస్టు చేయవచ్చని అన్నారు. తనను చంపే అవకాశం కూడా ఉందని చెప్పారు. అయినా వెళ్లక తప్పదని అన్నారు. ప్రస్తుతం ఆవామీ లీగ్‌పై బంగ్లాదేశ్‌లో నిషేధం ఉంది. స్వదేశానికి వెళ్లాక

## జేఎన్‌టీయూ స్నాతకోత్సవం విజయనగరంలోనే జరపాలి

స్నాతకోత్సవానికి తనను ఆహ్వానించినందుకు గవర్నర్ కు బొత్స ధన్యవాదాలు తెలిపారు. "విజయనగరం లాంటి వెనుకబడిన జిల్లాలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. అలాంటి ప్రతిష్ఠాత్మక సంస్థకు సంబంధించిన మొట్టమొదటి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో జరపడమే అత్యంత సముచితం. ఈ అట్టహాస వేడుకను విజయనగరంలో కాకుండా, విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించాలని అనుకోవడం సరికాదు. ఈ నిర్ణయం వల్ల విజయనగరం జిల్లా ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అక్కడ ఈ వేదిక మార్పుపై తీవ్ర నిరసనలు, తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలు, ఆనందాన్ని గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. కాబట్టి, విజయనగరం జిల్లా వాసుల సెంటిమెంట్‌ను పరిగణనలోకి తీసుకుని, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవాన్ని విజయనగరంలోనే నిర్వహించేలా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించండి" అని తన లేఖ ద్వారా బొత్స కోరారు.

## 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు: సీఎం

బీఆర్ఎస్, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కుతాం. పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌లో బంధించాం. కాచుకో చంద్రశేఖర్ రావు.. జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను మళ్లీ మొలకెత్తనివ్వబోమని ప్రజలు సంకల్పించారని, పదేళ్ల రాక్షస పాలనకు ఇప్పటికే ముగింపు పలికారన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఉంటారో లేదో హరీశ్ రావే చెప్పాలి అన్నారు. బీజేపీతో మంతనాలు జరపడం లేదా అని ప్రశ్నించారు. రైతు ఆశీర్వాద సభలో భాగంగా 1.44 లక్షల మంది రైతులకు రూ.1,009 కోట్ల రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లను ప్రారంభించాలని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న డిమాండ్‌ను ఆయన తప్పుబట్టారు. అలా చేస్తే భద్రాచలం రామాలయం సహా 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ అని పేర్కొన్న రేవంత్.. "ఇప్పుడు వైర్లు పట్టుకుంటే కాలి బూడిదైపోతారు" అని వ్యాఖ్యానించారు.

## పేదల ఆరోగ్యంతో ఆడుకుంటే ఊరుకోం:

స్థానిక నాయకులతో కలిసి ఈరోజు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కౌశిక్ రెడ్డి... ఆసుపత్రిలోని ఓపీ రిజిస్టర్, మందుల కౌంటర్, ల్యాబ్‌లను స్వయంగా పరిశీలించి, అక్కడ అందుతున్న సేవలపై వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు ప్రసవాల విభాగంలో విశేష ప్రతిభ కనబరిచి, ఏకంగా మూడు సార్లు ప్రతిష్ఠాత్మక అవార్డులు సాధించిన చల్లూరు పీహెచ్‌సీ... నేడు అధికారుల నిర్లక్ష్యం వల్ల అధ్వాన్నంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి మొత్తం 12 మంది సిబ్బంది మంజూరై ఉన్నప్పటికీ, అందులో సగం మంది డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ కేవలం ఒక్క డాక్టర్, అరకొర సిబ్బందితో నెట్టుకురావడం వల్ల పేదలకు పూర్తిస్థాయి వైద్యం అందడం లేదన్నారు. ఆసుపత్రి నుంచే జిల్లా వైద్యాధికారి వెంకటరమణతో కౌశిక్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని తక్షణమే వెనక్కి రప్పించి, చల్లూరు పీహెచ్‌సీలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వచ్చే వారం రోజుల్లో తాను మళ్లీ ఈ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శిస్తానని... ఆలోగా ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు, పరిశుభ్రతతో పాటు రోగులకు అందించే వైద్య సేవల్లో స్పష్టమైన మార్పు రావాలని అధికారులకు గడువు విధించారు. విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

పదేళ్లు అధికారంలో ఉండి కుంగిపోయే ప్రాజెక్టులు కట్టిన మీరు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి




గడువులు విధించడం హాస్యాస్పదమని మహేశ్ గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మార్క్ అభివృద్ధి చూసి ఆయనకు మిట్టమధ్యాహ్నామే చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. హరీశ్ రావు ఒకవేళ కాంగ్రెస్‌లోకి వస్తానంటే... తమ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో (పీఏసీ) చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్లు ఎలా జమ అయ్యాయో చెప్పాలని నిలదీశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండి నీళ్ల దోపిడీని ప్రశ్నించని ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్... ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అందరికీ ఒకటేనని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. కడియం శ్రీహరి, కొండా సురేఖ వివాదాలపై సచిన్ సావంత్, జగ్గారెడ్డిలతో కూడిన కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రతినిధులతో చర్చించి ఈ నెల 15న కొలిక్కి తెస్తామని కీలక అప్‌డేట్ ఇచ్చారు.

## ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలి

మహానంది, పల్లె వెలుగు ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను ఈనెల 14వ తేదీలోపు బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని గోపవరం సొసైటీ ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని



టీడీపీ కార్యాలయంలో బీఎల్ఏలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ ఓటరు ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకొని, నిర్ణీత గడువులోపు వివరాలు నమోదు చేయాలని కోరారు. ఓటు అత్యంత విలువైనది, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. గతంలో సర్ కార్యక్రమం 2002 సంవత్సరంలో జరుగగా ప్రస్తుతం మళ్లీ సవరణ జరుగుతుందన్నారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫామ్లను పూర్తి చేసి సంబంధిత బి ఎల్ వో కు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో బి ఎల్ ఏ లు ఇర్ఫాన్, ఓబులేసు, శేఖర్, సుంకన్న, హుస్సేన్ భాష, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## నటుడు శోభన్ బాబు సతీమణి శాంతకుమారికి శ్రద్ధాంజలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్వర్గీయ అందాల నటుడు శోభన్ బాబు సతీమణి శాంతకుమారి కి శోభన్ బాబు సేవ సమితి సెక్రెటరీ దాసరి, చింతలయ్య, నిన్నటి



దినమున కన్ను మూసిన అందాల నటుడు శోభన్ బాబు సతీమణి శాంతకుమారి కి ఘన నివాళి అర్పించిన నంద్యాల శోభన్ బాబు సేవ సమితి సెక్రెటరీ దాసరి చింతలయ్య వారి అభిమానులు ఆమె చిత్ర పటమునపూల మాల వేసి శ్రద్ధాంజలి తెలిపారు . ఈ సందర్భంగా చింతలయ్య మాట్లాడుతూ శోభన్ బాబు చిత్ర పరిశ్రమలో నటుడుగా మంచి పేరు తెచ్చుకున్న ఆమె పాత్ర ఉంది అని తెలిపారు. ఆయన గురువు కుమార్తె నే శాంతి కుమారి మద్రాసు లో ఆయన ఇంటికి కూడా శాంతి ప్రశాంతి పేరు పెట్టుకున్న హీరో వారి కుటుంబం మునకు దైర్యని ప్రసాదించాలని నంద్యాల శోభన్ బాబు సేవ సమితి వారు కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దాసరి చింతలయ్య, చింతల మోహన్ రావు , జానకి రామ్, లక్ష్మయ్య గౌడ్, అల్లభాకస్, దస్తగిరి, విజయ కుమార్, పుస్పరాజు, భాష, హనుమంతు మొదలగు వారు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్.



పల్లె వెలుగు అమరావతి. ప్రముఖ సినీ నటుడు మరియు నిర్మాత బండ్ల గణేష్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తో బండ్ల గణేష్ పలు సామాజిక మరియు ఇతర అంశాలపై చర్చించారు.

## ప్రజా సేవే ప్రథమ కర్తవ్యం

### డాక్టర్ మాచాని సోమనాథ్





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 10 సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం బైలాపురం గ్రామంలో శ్రీ సత్యసాయి మొబైల్ హాస్పిటల్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో ఎమ్మిగనూరు చేనేత ముద్దు బిడ్డ, రాష్ట్ర టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాచాని సోమనాథ్ పాల్గొని బైలాపురం గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి తాను అన్ని వేళలా ముందుంటానని బైలాపురం లాంటి మారుమూల గ్రామాల్లో ప్రజలకు సేవలందించడం తనకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నుంచి తమ గ్రామం బైలాపురంకు వచ్చి వైద్య సేవలు అందించినందుకు ఆ గ్రామ ప్రజలు డాక్టర్ సోమనాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సర్ ప్రక్రియ 3 నెలలు పొడిగించాలి..సిపిఐ .

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రవ్యాప్తంగా




ఈనెల 14 వ తారీఖుతో సర్ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో మరో మూడు నెలలు గడువు పెంచాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి.శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, నాయకులు రవి పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 48శాతం ఓట్లు రిజిస్ట్రేషన్ అవ్వలేదని, అందువల్ల గడువు పెంచాలని . సర్ ప్రక్రియ పై బి ఎల్ వో లు గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండగా అలాంటి ప్రక్రియ ఎక్కడ జరగలేదని జిల్లా కలెక్టర్లు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టాలన్నారు. సర్ ప్రక్రియ పూర్తి అయ్యే నాటికి ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని విమర్శించారు.

సర్ లో చని పోయిన వారివి , విదేశాల నుండి వచ్చిన వారి ఓట్లు తొలగిస్తే అభ్యంత్రం లేదు గాని సర్ పేరుతో బీజేపీ కి వ్యతిరేకంగా ఉండే నిజమైన ఓటర్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏద్దేవా చేశారు. ఓటు నమోదుకు గతంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు పాస్ పోర్ట్ ప్రామాణికంగా ఉండేవాని ఇప్పుడు అవేమి పనికి రావంటున్నారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ సభ్యత్వం కార్డులు మాత్రమే ప్రామాణికమా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 14,05,443 ఓట్లు ఉండగా ఇప్పటివరకు 9,15,156 ఓట్లు మాత్రమే ఆన్లైన్ అయినావని నంద్యాల పట్టణంలోని 1 లక్ష10 వేల ఓట్లు మూడు రోజుల్లోనే ఎంతవరకు ఆన్లైన్ అవుతాయని నమ్మకం లేదని వీటిలో అరులైన ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉంది కావున జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి గడువు పొడిగించేందుకు అనుమతులు తీసుకోవాలని సిపిఐ నాయకులు అధికారులను కోరారు.

## అధిక సంతానం వల్ల సమాజం అభివృద్ధి చెందుతుంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రపంచ






జనాభా దినోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు ఎల్ కె ఆర్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మరియు వైద్య సిబ్బందిచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ ర్యాలీని ప్రారంభించడం జరిగింది .

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ ఒకరు వద్దు ఇద్దరు ముద్దు అధిక సంతానం అధిక లాభం సమాజానికి అధిక సంతానం ఎంతో అవసరమని ముఖ్యంగా యువత ప్రాధాన్యత పెరగాలని, తదనంగానే ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి సాయిబాబా నగర్ ఆర్చి వరకు నంద్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది . సమాజంలో సంతానోత్పత్తి తగ్గిపోతుందని సంతానోత్పత్తిని పెంచవలసిన బాధ్యత కుటుంబాలపై ఉందని కుటుంబ పెద్దలు ఆలోచించి ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలు కణాలని, బిడ్డకు బిడ్డకు ఎడమను పాటించినట్లయితే తల్లి బిడ్డల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఎస్ పి శ్రీనివాసులు, డాక్టర్ ప్రసన్న, డెమో మల్లెపల్లె పమన్న, యూపీఎస్సీ వైద్యులు,ఎస్ ఓ సుజాత, ఎం పి హెచ్ ఓ లు శివరామయ్య, రామ గురప్ప మరియు ,వంశీ, వీరన్న, డైస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ఎఐ ఫార్చ్యూన్ టవర్స్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న నేషనల్ పీజీ కాలేజ్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న “ఎఐ




ఫార్చ్యూన్ టవర్స్” ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల వంటి అభివృద్ధి చెందుతున్న నగరంలో అధునాతన వసతులతో కూడిన ఇలాంటి భారీ నిర్మాణాలు రావడం చాలా సంతోషదాయకమన్నారు. ఇది స్థానికులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే కాకుండా, నగర అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని తెలిపారు . బిల్డర్ ఆర్.వి.ఎన్.పుష్కర్ మరియు ల్యాండ్ ఓనర్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, రఫీ అహ్మద్, హర్షివ్ ఇన్ఫ్రా డెవలపర్స్ వారికి నా అభినందనలు అని అన్నారు. ఎఐ ఫార్చ్యూన్ టవర్స్ ప్రాజెక్ట్ నంద్యాలలోనే ఒక



ల్యాండ్‌మార్క్‌గా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ యస్. రఫీ అహ్మద్, మౌలానా అబ్దుల్ హాది, మౌలానా మహబూబ్ బాషా, మౌలానా హాఫి షరీఫ్, డైరెక్టర్ మునియార్ ఖలీల్ , డా. యస్. సాయిద్ అహ్మద్, అస్మద్దీన్, నేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, దీపక్ రెడ్డి,గోవింద నాయుడు కళాశాల సిబ్బంది మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలి

మహానంది, పల్లె వెలుగు డీలర్లు రైతులకు



ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలని తంగడంచ ఫారం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అరుణలత పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని దీప్తి, గఫారియా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగుల మందుల



దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి,ఫారం ఏవో అశోక్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో యూరియా,డి ఏ పి నిలువలను తనిఖీ చేశారు. అనంతరం ఏప్రిల్, మే నెలల్లో కొనుగోలు లెక్కల పరిశీలనతో పాటు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా జూన్ మాసంలో కొనుగోలు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యూరియాను అధిక ధరలకు అమ్మితే చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. యూరియా, డిఏపి కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఏపీఏఐఎంఎస్ యాప్, ఈపాస్ మిషన్ లో నమోదు చేయాలన్నారు. యూరియా, డిఏపి ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, రైతు సేవా కేంద్రాల ద్వారా, సొసైటీల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా అందజేస్తామని తెలియజేశారు. స్టాకు రిజిస్టర్లో వివరాలను రోజువారీగా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, అనుమతులు ఉన్న ఎరువులను మాత్రమే అమ్మాలని హెచ్చరించారు.

# బస్టాండ్ లో క్యాంటీన్ నీ తనిఖీ చేసిన

-ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,






ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 10 ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ ఆర్ ఎం ఎమ్మిగనూరు డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, టౌన్ మరియు రూరల్ సీఐలతో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు బస్టాండ్ అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, కొత్త బస్సుల ఏర్పాటు, రూటింగ్ వ్యవస్థ బలోపేతం, పట్టణ ట్రాఫిక్ నియంత్రణ, రహదారుల నిర్వహణ మరియు రోడ్డు భద్రత వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన మరియు సకాలంలో రవాణా సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, ఆటో పార్కింగ్, క్యాంటీన్ నిర్వహణ, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంతాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి, లోపాలను వెంటనే సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు బస్టాండ్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ప్రజలకు మరింత పరిశుభ్రమైన, సురక్షితమైన, ట్రాఫిక్ ఇబ్బందులు లేని, సౌకర్యవంతమైన రవాణా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పించి, ఎమ్మిగనూరు బస్టాండ్‌ను ఆదర్శవంతమైన ప్రజా రవాణా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్, ఎమ్మిగనూరు డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, టౌన్ మరియు రూరల్ సీఐలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

☛ఈ నెల 12వ తేదీలోపు క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తి చేయాలి.

☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ ఐ ఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి దశను నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎన్నికల నమోదు అధికారులు (ఈ ఆర్ ఓ ఎస్), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ ఎస్), తక్కువ పురోగతి సాధించిన బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలోని ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించడం ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదే సమయంలో ఓటు హక్కు దుర్వినియోగానికి అవకాశం లేకుండా, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితాలో నమోదైన మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు నివాసం మార్చుకున్న వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు నమోదైన (డబుల్ ఎంట్రీలు) ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బూత్ లెవల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) ధృవీకరణతో పాటు అవసరమైన క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి, అర్హత లేని నమోదులను ఈ నెల 12వ తేదీలోపు తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన సేకరించాలని, సేకరించిన ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజేషన్ చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఎక్కడా పెండింగ్ లేకుండా ప్రతిరోజూ లక్ష్యాలను పూర్తి చేస్తూ పురోగతిని నమోదు చేయాలని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధృవీకరించి, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరాలకు ఓటర్లు కదిలిరావాలి

**● ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి ● శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ● కర్నూలు అసెంబ్లీ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**






పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకొని ఓటర్లు, శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 194, 196, 197 పోలింగ్ కేంద్రాల పరిధిలోని కింగ్ మార్కెట్, ఫ్రూట్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. హ్యాండ్‌మైక్ ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితా శుద్ధీకరణకు ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రక్రియ పట్ల ఎవరూ అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. ప్రస్తుతం అందజేసే వివరాలు భవిష్యత్తులో ఓటరు జాబితా నిర్వహణతో పాటు భావి తరాలకు భవిష్యత్తులో నిర్వహించే ఇదే ప్రక్రియకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారం అందకపోయినా, అందుకున్నప్పటికీ బీఎల్ఓకు సమర్పించని ఓటర్లు ప్రత్యేక శిబిరాలకు వెళ్లి, ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. శని, ఆదివారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిబిరాలు కొనసాగుతాయని చెప్పారు. ఓటర్లు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ ఓటు వేశారో అదే పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని సూచించారు. వెళ్లేటప్పుడు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అలాగే 2002 సంవత్సరం ఓటరు జాబితాలో తమ లేదా తమ పూర్వీకుల వివరాలు అందుబాటులో ఉంటే వాటితో వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో, కార్యదర్శి నాగరాజు, సూపర్వైజర్లు భార్గవ్, వేణుప్రియ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేయండి

☛**శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ**



దొర్నిపాడు జులై 10 పలివెలుగు న్యూస్ దేవాలయాలపాలక ధర్మకర్తల మండలి సభ్యులు దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ అన్నారు,దొర్నిపాడు మండల పరిది లోని చాకరాజు వేముల గ్రామంలొ శు క్రవారం ఆలయ ఈవో బాల చెంచన్న ఆధ్వర్యంలోచెన్న కేశ్వర స్వామిఆలయాధర్మ కర్తగ ఎండూరి గోపాల్ నాయుడు, పాలక మండలి సభ్యలు,కేశవ నాయుడు,తిమ్మరాజు, సుబ్బరాయుడు,పి. సావిత్రి,తిరు పతమ్మ, అక్కలసావిత్రి,లతో. ఆలయ జూ. బాల చెంచన్న ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ముక్యఅతిధిగఆళ్లగడ్డ. యమ్ యల్ ఎ,భూమా అఖిలప్రియ హాజరుఐఆలయ ధర్మ కర్త ఎండూరి గోపాల్ నాయుడు. పాలకమండలిసభ్యులకుఅభినందనలుతెలియజేశారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతోపురోహితులు నరసింహారావు ( ు ఎ ` త ే ్య క ` ఎ ` ్రా జ ల ం చేయించారు,ఈకార్యక్రమంలొ,టీడీ,పీ,నాయకులు .వడ్లమూడిచెల మయ్య,గంగవరం కృష్ణ రెడ్డి,లింగుట్లవెంకట నాయడు,శేఖర్ చౌదరి, శేషప్ప చౌ ధరి,భూమాప్రతాప్ రెడ్డి,చక్రవర్తి నాయుడు, బూసి రెడ్డి భాస్కర్ రెడ్డి,కొత్తపల్లి సురేంద్ర, దయానందరావు,డీలర్ హబీబ్ భాషా,డాక్టర్ వర ప్రసాద్, బుజ్జి, వాసు, అంజి. తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన బళ్లారి చౌరస్తా ఆంజనేయస్వామి ఆలయం వెనుక నిర్మిస్తున్న నూతన రహదారి, వై. జంక్షన్ కూడలి అభివృద్ధి పనులను పరిశీలించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఆంజనేయస్వామి ఆలయం వెనుక రూ.1.45 కోట్లతో 120 మీటర్ల మేర నూతన రహదారి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఈ నెలాఖరులోగా వాటిని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అలాగే రూ.54 లక్షల ఎన్‌క్యాప్ నిధులతో వై.జంక్షన్ కూడలిని అభివృద్ధి చేస్తున్నామని, మరో రెండు నెలల్లో పనులు పూర్తవుతాయని చెప్పారు. అంతకన్నాముందు శ్రీనగర్ కాలనీ, మాధవి నగర్, నంద్యాల చెక్‌పోస్ట్, వై.జంక్షన్, వీకర్ సెక్షన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీఈ ఖాసిం వలి, సానిటరీ ఇంస్పెక్టర్‌లు హుస్సేన్, ఆలీం బాష, కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బ్లౌజ్ డిజైనింగ్ పై వృత్తిశిక్షణ కార్యక్రమం

దొర్నిపాడు జూలై 10 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు పొదుపు భవనం నందు శుక్రవారం కృషివిజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె వారి సౌజన్యంతో మండల మహిళాసమాఖ్యవారి సహకారంతో 6 బి7బి26 నుండి 20 7 –26,రెండు



వారాలపాటుశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏ,పి ఎం బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో భాగంగా మహిళలకు అదేవిధంగా యువతులకు వివిధ రకాల బ్లౌజ్ డిజైనింగ్ నెక్ డిజైన్ హ్యాండ్ డిజైన్స్ నేర్పుతున్నారన్నారు, ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె లక్ష్మీ ప్రియ గృహవిజ్ఞాన శాస్త్రవేత్తలు బాబు ఎంఎంఎస్ లు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించితగినసలహాలు సూచనలుఇవ్వడజరిగిందన్నారు శిక్షణ కార్యక్రమాల్లో ఉన్న అంశాలను శ్రద్ధతో నేర్చుకోవాలని మహిళలకుసూచించామన్నారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం మాస్టర్ ,ట్రైనర్స్, సీసీలు వెలుగు సిబ్బంది అంగన్వాడి సూపర్వైజర్ ప్రభాకరమ్మ మహిళలు పాల్గొన్నారు

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ టెక్నాలజీస్ పై వెబినార్..

పాణ్యం జూలై 10 పల్లె వెలుగు : శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఌ మెషిన్ లెర్నింగ్) విభాగం శాంతిరాం






ఇంజనీరింగ్ కాలేజ్ ఐఈఈఈ స్టూడెంట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ాౌ×, 5.0 అనే అంశంపై ఒక రోజు వెబినార్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కృపాజల్ ఇంజినీరింగ్ కళాశాల, భువనేశ్వర్ ప్రిన్సిపాల్ డా.సుభేందు కుమార్ పాణి ముఖ్య వక్తగా హాజరై, జెనరేటివ్ ాౌ×, ఏజెంటిక్ సిస్టమ్స్, ఇండస్ట్రీ 5.0, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల్లో కృత్రిమ మేధస్సు వినియోగం, పరిశోధనలో ాౌ× ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై విద్యార్థులు నిరంతరం అవగాహన పెంపొందించుకుని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.సిఎస్సిఈ విభాగాధిపతి డా. జె. దేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలు భవిష్యత్ ప్రపంచాన్ని తీర్చిదిద్దనున్నాయని, విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ఇలాంటి సాంకేతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడివేముల మండలానికి చెందిన బూత్ ఇన్చార్జిలను సన్మానించిన గౌరు దంపతులు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి బూతు ఇన్చార్జిలతో సహా పని చేసిన కార్యకర్తలను, నాయకులను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో 100 శాతం పూర్తి చేసిన గడివేముల మండలానికి చెందిన 21 మంది బూత్ ఇన్చార్జిలను నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు, అలాగే నందికొట్కూరు ఇన్చార్జ్ శ్రీ గౌరు వెంకటరెడ్డి గారు ప్రత్యేకంగా పిలిపించి సన్మానించడం జరిగింది. లిఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని మిగతా బూత్ ఇన్చార్జిలందరూ కూడా తమ తమ బూత్‌లలో సర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేసి, గౌరవ ఎమ్మెల్యే గారి అభినందనలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మండల కన్వీనర్ దిలీప్ కుమార్ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసరవాయి గ్రామానికి చెందిన స్టేట్ అగ్రికల్చర్ మెంబర్ ఒడ్డు లక్ష్మీదేవి, అంగజాల కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,బిలకల గూడూరు టిడిపి మైనార్టీ కార్యదర్శి నజీర్ అహ్మద్ .(అలీ) బూతు ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు పెరటి తోటల ప్రాముఖ్యతపై అవగాహన

దొర్నిపాడుజులై 10 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోనికిష్టిపాడు గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఐ సీ డీ ఎస్ వారి సహకారంతో మహిళలకు



పెరటి తోటల ప్రాముఖ్యతపై అవగాహనకల్పించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ తెలిపారు,ఈ కార్యక్రమానికి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త లక్ష్మీ ప్రియ హాజరయ్యారు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలక్ష్మి ప్రియ మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆరోగ్యం అవసరమని అన్నారు, సమతులాహారం, పోషక విలువలు, పెరటి తోటల ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళలకు ఆకు కూరలు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మహిళలు సిబ్బంది,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ కార్యక్రమం వేగవంతం చేయాలి. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమార్ ఐఏఎస్.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా మన్యం నియోజకవర్గంలోని సర్ ప్రక్రియ





కార్యక్రమంను బి ఎల్ వో ను వేగవంతం చేయాలని అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమల్ ఐఏఎస్ గడివేముల, బిల్కల గూడూరు, బూజనూరు గ్రామాలలో తనిఖీ నిర్వహించారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను ఈనెల 14వ తేదీలోపు బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలనిఅన్నారు. బీఎల్ఏలు హోటల్ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టంగా నిర్వహించాలి. ప్రతీ ఓటరు ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకొని, నిర్ణీత గడువులోపు వివరాలు నమోదు చేయాలని కోరారు. ఓటు అత్యంత విలువైనది, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు.గతంలో సర్ కార్యక్రమం 2002 సంవత్సరంలో జరుగగా ప్రస్తుతం మళ్లీ సవరణ జరుగుతుందన్నారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫామ్లను పూర్తి చేసి సంబంధిత బి ఎల్ వో కు అందించే విధంగా వారికి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల తాసిల్దార్ వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ మరియు బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంబాలికలకు రక్షణ ఆయుధం





దొర్నిపాడు జూలై 10 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఫోక్సో చట్టం బాలికల రక్షణకు ఆయుధం లాంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మన్నారు,క్రిష్టిపాడు గ్రామంలో శుక్రవారం ఎవ్ఱ బచావో ఎవ్ఱ పడావో ప్రోగ్రామ్ అఏంం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రభాకరమ్మ మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలని, వారిని చదివించాలని, తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై, హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఫొక్సో చట్టం బాలికల రక్షణకు ఒక ఆయుధమన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కె లక్ష్మీప్రియ, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# 'పార్కుల స్థలాల జోలికి వస్తే కఠిన చర్యలు'

**- ఆక్రమణదారులకు కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**






పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థకు చెందిన పార్కుల స్థలాల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆక్రమణదారులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన వీకర్ సెక్షన్ కాలనీ సమీపంలోని ఎల్.పీ. నెం. 69/87లోని పార్కు స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని అన్యాక్రాంతం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు కమిషనర్ దృష్టికి రావడంతో, సదరు స్థలం వద్ద వెంటనే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో పట్టణ ప్రణాళిక అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా పార్కు స్థలానికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వీకర్ సెక్షన్ కాలనీ సమీపంలోని ఎల్.పీ. నెం. 69/87లో సుమారు 40 సెంట్ల పార్కు స్థలంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా రాళ్లు పాతినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో వాటిని తొలగించినప్పటికీ, ఇటీవల మళ్లీ కొందరు రాళ్లు పాతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా పార్కులను అన్యాక్రాంతం చేయాలని చూస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని, ఎవరైనా, ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా పార్కు స్థలాలను కబ్జా చేయాలని చేస్తుంటే స్థానికులు సైతం అడ్డుకోవాలని, నగరపాలక అధికారులకు సమాచారం ఇవ్వాలని కమిషనర్ సూచించారు.

# జిల్లాలో సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు.

**'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా మరిన్ని మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రోత్సహించాలి.**
**విశ్వనగర్‌లో పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద ఎస్ఎస్ డైరీ యూనిట్‌ను సందర్శించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ( ఎం ఎస్ ఎం ఈ ఎస్) అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని గ్రామీణ యువత, మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని విశ్వనగర్ లో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ( పి ఎం ఎఫ్ ఎం ఈ) పథకం కింద ఏర్పాటు చేసిన ఎస్-ఎస్ డైరీ మిల్క్ అండ్ కర్డ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. యూనిట్‌లో తయారు చేస్తున్న పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి, ఫ్లేవర్డ్ మిల్క్ తదితర ఉత్పత్తుల తయారీ ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా ఆహార శుద్ధి పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీతో పాటు బ్యాంకుల ద్వారా క్రెడిట్ లింక్డ్ రుణ సదుపాయం కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్థానిక వనరుల ఆధారంగా మరిన్ని పరిశ్రమలను స్థాపించాలని సూచించారు. విశ్వనగర్‌లో ఏర్పాటు చేసిన ఈ మిల్క్ అండ్ కర్డ్ ప్రాసెసింగ్ యూనిట్ సుమారు రూ. 18.14 లక్షల వ్యయంతో స్థాపించబడిందన్నారు. ఇందులో ప్రభుత్వం నుంచి రూ. 6.35 లక్షల సబ్సిడీ, బ్యాంకు ద్వారా రుణం, యజమాని స్వంత పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ యూనిట్ విజయవంతంగా స్థాపించబడిందని తెలిపారు.

***ఇలాంటి సూక్ష్మ పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలుగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఐదు నుంచి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమర్థవంతంగా నిర్వహిస్తే నెలకు రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు ఆదాయం ఆర్జించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇటువంటి పరిశ్రమలు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి, గ్రామీణ ఉపాధి విస్తరణకు దోహదపడతాయని తెలిపారు. జిల్లాకు పీఎంఎఫ్ఎంఈ పథకం కింద మొత్తం 56 యూనిట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 26 యూనిట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన యూనిట్లను కూడా రాబోయే రెండు మూడు నెలల్లో పూర్తి చేసేలా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.***

వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి స్థానిక వనరులకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మరిన్ని మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణాలను సత్వరమే మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించాలని కోరారు.

'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. దీని ద్వారా జిల్లా స్థూల ఆర్థికాభివృద్ధి (జిడిపి), తలసరి ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మిల్లెట్స్ ప్రాసెసింగ్, తేనె సేకరణ మరియు ప్రాసెసింగ్, ఫ్లోరికల్చర్ ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, వెట్ ఫ్రూట్స్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో కూడా పెద్ద ఎత్తున సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాబార్డ్ ఏజీఎం కార్తికేయ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, ఎల్డిఎం అయ్యప్ప రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కర్నూలులో గుట్టురట్టయిన వ్యభిచార ముఠా: ఆరుగురు అరెస్ట్!

**● ముజఫర్‌నగర్, ఆదిత్యనగర్‌లలో పోలీసుల ఆకస్మిక దాడులు ● ముగ్గురు మహిళలు, ముగ్గురు విటులు పట్టివేత ● పీటా (గ్రాxూూ) యాక్ట్ కింద కేసు నమోదు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార గుట్టును కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు రట్టు చేశారు. నివాస ప్రాంతాల్లో ఇళ్లను అద్దెకు తీసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ముగ్గురు మహిళలతో పాటు ముగ్గురు విటులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

**రహస్య సమాచారంతో రంగంలోకి..**

పోలీసుల కథనం ప్రకారం... కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్‌నగర్, ఆదిత్యనగర్ పరిసరాల్లోని ఓ ఇంట్లో కొద్దిరోజులుగా అనుమానాస్పదంగా వ్యక్తులు వచ్చి వెళ్తున్నారు. దీనిపై స్థానికుల నుంచి అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే స్థానిక పెద్దల సమక్షంలో సదరు నివాసంపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

**గుట్టుచప్పుడు కాకుండా నెట్‌వర్క్!**

పోలీసుల ప్రాథమిక విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు ఇళ్లను



అద్దెకు తీసుకుని, ఎవరికీ అనుమానం రాకుండా నిర్వాహకులు ఈ అసాంఘిక కార్యకలాపాలను నడిపిస్తున్నారు. మరికొందరు వ్యక్తులు వీరికి సహకరిస్తూ, తమ పరిచయస్తుల ద్వారా విటులను అక్కడికి రప్పిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

నిందితుల వివరాలు..

ఈ దాడుల్లో నిర్వాహకులతో పాటు ముగ్గురు మహిళలను, అలాగే విటులైన కర్నూలు బీ. తాండ్రపాడుకు చెందిన మహేశ్వర్, టీ. గోగులపాడుకు చెందిన ఖలీల్, ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర్లును పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

"అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన మొత్తం ఆరుగురిపై 'ప్రివెన్షన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ (గ్రాxూూ) యాక్ట్' కింద కేసు నమోదు చేశాం. నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచాం."

విక్రమ్ సింహా, సి.ఐ, నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్, కర్నూలు.

**పోలీసుల విజ్ఞప్తి:**

ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినా, వెనువెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సి.ఐ విక్రమ్ సింహా కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

# : డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు –డోన్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు . శుక్రవారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతిపత్రాలను స్వీకరించారు.

?కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమ పరిధిలోని పలు దీర్ఘకాలిక, తక్షణ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలు అస్తవ్యస్తంగా మారిన అంతర్గత రహదారుల మరమ్మతులు నూతన పింఛన్లు, సాంకేతిక కారణాలతో ఆగిపోయిన పాత పింఛన్ల పునరుద్ధరణ విద్యుత్ సరఫరాలో లోపాలు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు స్థానిక ఆసుపత్రులలో వైద్య, ఆరోగ్య సదుపాయాల మెరుగుదల

?ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రాన్ని ఎమ్మెల్యే ఎంతో శ్రద్ధగా పరిశీలించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

?”నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా సంకల్పం. ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఎప్పుడైనా నేరుగా వచ్చి నన్ను కలవవచ్చు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేత.

☛కుమార్తెల విద్యాభ్యాసానికి ముఖ్యమంత్రి చేయూత.

☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన బనగానపల్లె పర్యటన సందర్భంగా విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం కోరిన కుటుంబానికి మంజూరు చేసిన రూ.2 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద మరియు అవసరమైన కుటుంబాల పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. ఈ నెల 9న బనగానపల్లె మండలంలో నిర్వహించిన “మీ భూమి – మీ హక్కు” కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న సందర్భంగా బేతంచర్ల మండలం గూటుపల్లె గ్రామానికి చెందిన కాదారమ్మ లక్ష్మి తన కుమార్తెల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.

ఆ వినతిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, కుమార్తెల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇస్తూ తక్షణమే అవసరమైన సహాయం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కుమార్తెల విద్యాభ్యాసం కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల కుటుంబానికి అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య ద్వారానే కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, డోన్ ఆర్డీఓ నరసింహులు, బేతంచర్ల తహశీల్దార్ నాగమణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం.

● రావుస్ కళాశాలలో బాలికలకు వక్తృత్వ పోటీల నిర్వహణ. ● లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రావుస్ కళాశాలల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మౌని చంద్ర సౌజన్యంతో నిర్వహణ.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని,శుక్రవారం బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న రావుస్ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన,కార్యదర్శి మేడా చంద్రశేఖర్ నిర్వహణలో,రావుస్ కళాశాలల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మౌని చంద్ర సౌజన్యంతో జరిగిన ఒక కార్యక్రమంలో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ “యువత ఆశలు,ఆశయాలు నేడు, భవిష్యత్తులో నెరవేరాలని” ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవ నినాదమని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ జనాభా నిరంతరం పెరుగుతున్నదని, భూమి స్థిరంగా ఉంటుందని,వనరులు అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో అధిక జనాభాని మానవ వనరులుగా అన్ని రంగాలలో వినియోగించుకుని దేశాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకత నేడు ఉందని అన్నారు. ఈ సందర్భంగా “అధిక జనాభా అనర్థదాయకమా,ప్రయోజనకరమా” అన్న అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్,రావుస్ కళాశాలల ప్రిన్సిపల్స్ గా ఉన్న సుంకయ్య, సంగమేష్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్,జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, సభ్యులు కన్నయ్య,రత్నకుమార్, ఆరవేటి రఘు,పాలూరి ప్రశాంత్, పోలూరు జనార్దన్, కిరణ్ లాల్, కళాశాల బాలికలు పాల్గొన్నారు. వక్తృత్వ పోటీ విజేతలు: కలిమా,ఆస్మా తబసుం, సింధు వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించగా అక్షయ దేవి,వైష్ణవి,హాఫీజ ప్రోత్సాహక బహుమతులు సాధించారు.

# యాంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఎర్రగుడి జెడ్పీ ఉన్నత పాఠశాలకు విద్యా సామగ్రి పంపిణీ

కొలిమిగుండ్ల, (జూలై 10 పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి మహేష్ :- కొలిమిగుండ్ల మండలంలోని ఎర్రగుడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో యాంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేసింది. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, భోజన పెట్టెలను పంపిణీ చేయడంతో పాటు పాఠశాల అభివృద్ధి కోసం రెండు టెలివిజన్ ప్రదర్శన పరికరాలు, ఐదు కంప్యూటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు రవికుమార్, సుభాష్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు. అలాగే ఎర్రగుడి గ్రామ నాయకులు పోలు రాజగోపాల్ యాదవ్, పాఠశాల కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్, దస్తగిరి, బొరెడ్డి, ఆదినారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు యాంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు, అలాగేకార్యక్రమాన్ని విజయవంతం చేసిన మూలే రామేశ్వర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.



# ఆదోనిలో ఘనంగా ప్రారంభమైన సితార గ్రాండ్ హోటల్.

☛ఎమ్మెల్యే పార్థసారథి చేతల మీదగా ప్రారంభం. ☛ఆస్పరి రోడ్లో వైభవంగా ప్రారంభమైన హోటల్ .

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలో కొత్త బస్టాండ్ నుండి ఆస్పరికి వెళ్లే మార్గంలో




నూతనంగా నిర్మించిన సితార గ్రాండ్ హోటల్ ప్రారంభం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది ముఖ్య అతిథులుగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి హాజరై హోటల్ ను ప్రారంభించాడు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిలో ఎన్నో హోటల్ ఉన్నాయి కానీ ఈ హోటల్లో ప్రత్యేకత ఏమిటంటే ఉదయాన్నే వెజ్ & నాన్ వెజ్, అలాగే రాగి ముద్ద చికెన్ షేర్వ, ఇంకా మరికొన్ని రాయలసీమ వంటకాలను తయారు చేస్తున్నారు అలాగే ఈ హోటల్ మేనేజ్మెంట్ తిరుపతి నాగార్జున రెడ్డి ఈయన తిరుపతి నుంచి వచ్చి ఆదోనిలో ఈ హోటల్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ హోటల్లో అన్ని రకాల అయినా వంట రుచులు అందుబాటులో ఉంటాయన్నారు అలాగే టిఫిన్ వెజ్ అండ్ నాన్ వెజ్ వంటకాలు రుచికరమైన మల్టీ క్యూ జన్ భోజనాలు ఏసీ అండ్ నాన్ ఏసి రూమ్స్ అందుబాటులో ఉన్నాయి అన్నారు అలాగే నాగార్జున రెడ్డికి తిరుపతిలో కూడా రెండు మూడు హోటల్ ఉన్నాయని ఈ హోటల్లో ఈయనకు మంచి పట్టు ఉందని అందుకోసం మన ఆదోని కూడా మంచి రుచికరమైన వంటకాలు చూపించాలని ఉద్దేశంతోనే ఆదోనిలో సీతారా గ్రాండ్ హోటల్ ను ఈయన ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చేకురి ఫంక్షన్ హాల్ అధిపతి ప్రదీప్, నాగరాజు, స్నేహితులు కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు.

# 1000 కి. మీ మైలురాయి (పైలాన్) సుందరీకరణ పనులు.

☛ఎన్టీఆర్ ట్రస్ట్ ఆదేశాల మేరకు చేపట్టిన సుందరీకరణ పనులు.

☛పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని నియోజకవర్గంలో యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ప్రస్తుత మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన 1000 కిలోమీటర్ల మైలురాయి (పైలాన్) వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పైలాన్ పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు, యువగళం పాదయాత్రకు గుర్తుగా ఈ ప్రాంతాన్ని అందంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజలకు ఈ చారిత్రాత్మక ఘట్టం చిరస్మరణీయంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని ఉమాపతి నాయుడు గారు తెలిపారు.

# కుంకునూరు నాగరాణి సేవలు మరువలేనివి.

మాల మహానాడు నాయకులు కల్లపోతుల నరసింహులు, రంగన్న.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కుంకునూరు వీరేష్ భార్య స్వర్గీయ కుంకునూర్ నాగరాణి సేవలు మరువలేనివని మాల మహానాడు నాయకులు కల్లపోతుల నరసింహులు మరియు కల్లపోతుల రంగన్న లు అన్నారు. శుక్రవారం ఆమె సంతాప సభను కుంకునురు వీరేశ్ ఆధ్వర్యంలో స్థానిక జీవనజ్యోతి ఆశ్రమంలో నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి మాల మహానాడు నాయకులు రంగన్న,నరసింహులు, కుంకునూరు వీరేష్, కుంకునూరు నవీన్ ప్రశాంత్ లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె జ్ఞాపకార్థం రూ 11 వేల రూపాయలతో ఆశ్రమానికి మెడికల్ మంచాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా రంగన్న, నరసింహులు మాట్లాడుతూ రంగన్న, వీరేష్ లు మాట్లాడుతూ నాగరాణి చేసినా సేవలపై వారు ప్రశంసించారు. ఆమె అంగన్వాడీ వర్కర్ల సమస్యల కోసం అనేక పోరాటాలు చేసిందని, అదేవిధంగా విద్యా కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు ఆమె సొంత నిధులతో పాఠశాల రూపు రేఖలే మార్చిందని గుర్తు చేశారు. స్లమ్ డెవలప్మెంట్ చైర్మన్గా ఉన్నప్పుడు అంబేద్కర్ నగర్లో దాదాపు 200 పైగా మరుగుదొడ్లు నిర్మాణానికి కృషి చేసిందని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తగా ఆమె అనేక సేవలందించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.. అనంతరం అనాధాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదండ రాము, బుల్లెట్ ఈరన్న, రామాంజనేయులు, జీవనజ్యోతి ఆశ్రమం నిర్వాహకులు ఫిలిప్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల అధ్యక్షుడు శివప్ప పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**జేఏసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తాలూకా సిఐ నల్లప్ప వినతి**



ఆదోని (పల్లె వెలుగు): టిడిపి మండల అధ్యక్షుడు దొడ్డనగిరి శివప్ప పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తాలూకా సిఐ నల్లప్ప ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ భాష డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ , బాలు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామంలో పాఠశాల స్థలాన్ని కబ్జాజేసి బెదిరింపులకు పాల్పడిన మాజీ సర్పంచ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయవలసిందిగా కోరుతున్నాము. దొడ్డనకేరి జడ్.పి.హెచ్. హైస్కూల్ పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలనాయకులుగా దొడ్డనకేరి జడ్.పి.హెచ్. హైస్కూల్ మైదానంలో సుమారు 11సెంట్ల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని తెలిసి, పాఠశాల పరిరక్షణ బాధ్యతతో అక్కడికి వెళ్లి సంబంధిత వివరాలు తెలుసుకున్నాము.గ్రామంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశాము. అనంతరం మా వద్ద ఉన్న ఆధారాలతో 06/07/2026 తేదీ న ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ ద్వారా అధికారికంగా ఫిర్యాదు సమర్పించాము.ఈ విషయంపై మాజీ సర్పంచ్ శివప్ప ప్రెస్ మీట్ నిర్వహించి, పాఠశాల స్థలాన్ని కాపాడేందుకు ధర్నాలు, ర్యాలీలు చేస్తే కొడకల్లారా కాళ్లు చేతులు నరుకుతా అంటు బహిరంగంగా మీడియా ఎదుట మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా, మా పాఠశాల పూర్వ విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడటం జరిగింది. ఈ చర్యల వల్ల మాలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.ప్రభుత్వ పాఠశాల ఆస్తిని పరిరక్షించాలనే ఉద్దేశంతో చట్టబద్ధంగా అధికారులను ఆశ్రయించిన మాపై ఈ విధంగా బెదిరింపులు చేయడం చట్టవిరుద్ధమైన చర్య.మాకుటుంబాలు అన్ని తీవ్ర ఆందోళనకు చెందుతున్నాయి. అందువల్ల ఈ సంఘటనపై మీరు దీని పై స్పందించి మాజీ సర్పంచ్ శివప్ప పై క్రిమినల్ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ మోహన్ హరి రఘు వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం

**● రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ ● ఏటీఎంల వద్ద గట్టి నిఘా ● రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం**





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరి రక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేరాల నియంత్రణకు అను మానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. కర్నూ లు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వ హించారు. కర్నూ లు నగరంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృ త తనిఖీలు చేపట్టాయి.ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అదే విధంగా రహదారి ప్రమాదాల నివార ణకు"స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్య క్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రజలు పోలీ సులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అను మానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో డయ ల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# నేడు విజయవాడలో మైనారిటీ యువత కోసం రాష్ట్రస్థాయి మెగా జాబ్ మేళాలి



అమరావతి, జులై 10. పల్లె వెలుగు :- విజయవాడలో నిరుద్యోగ మైనారిటీ యువత కోసం రాష్ట్రస్థాయి మెగా జాబ్ మేళా ను ఈనెల 11వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు మైనారిటీ,న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇస్లాం పేట లోని షాజహూర్ ముసాఫిర్ ఖానాలో ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువత కోసం, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రఖ్యాతిగాంచిన 60 నుండి 70 మల్టీ నేషనల్ సంస్థలు, డోమెస్టిక్ కంపెనీలు పాల్గొంటున్నట్లు మంత్రి తెలిపారు. ఐటి , బ్యాంకింగ్ , ఫైనాన్స్, హెల్త్ కేర్,లాజిస్టిక్స్, రిటైల్ తదితర రంగాలలో వివిధ స్థాయిలలో 2500 నుండి 3500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు.10 వ తరగతి నుండి పీజీ దాకా చదివిన నిరుద్యోగులంతా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

# ఫ్రైడేని డ్రైడేగా పాటించాలి

- ప్రతి శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- ప్రజారోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పెద్దపాడు రస్తాలోని ఇందిరాగాంధీ కాలనీ (బీడి వర్కర్స్ కాలనీ) నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి శు క్రవారం ఇళ్లలో, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, వ్యాపార సంస్థల్లో నీరు నిల్వ ఉండే కూలర్లు, సిమెంట్ తొట్టిలు, డ్రమ్‌లు, బకెట్లు, పూల కుండీలు, ఫ్రిజ్ ట్రేలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు తదితర వస్తువుల్లో నీటిని పూర్తిగా తొలగించాలని సూచించారు. వారానికి ఒకసారి నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి, బ్రష్‌తో శుభ్రపరచి తిరిగి ఉపయోగించాలని తెలిపారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలే దోమల ఉత్పత్తికి ప్రధాన కారణమని, ప్రతి శుక్రవారం నాడు వాటిని శుభ్రం చేసి పొడిగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఇంటి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలని, పాడైపోయిన వస్తువులు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దోమల నివారణ, నగర పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని, ప్రతి ఒక్కరూ "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమాన్ని అలవాటుగా మార్చుకుని ప్రజారోగ్య పరిరక్షణకు తోడ్పడాలని కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సినియర్ ఎంటమాలజిస్ట్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల్, సానిటరీ ఇంస్పెక్టర్‌లు మల్లికార్జున, అలీమ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజలకు సంక్షేమమే ముఖ్యం.

**● వైసీపీ పార్టీ డైవర్ట్ రాజకీయన్నీ ప్రజలు నమ్మొద్దండి. ● ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మన రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎంతో అహర్నియంగా కష్టపడుతున్నారో రాష్ట్ర ప్రజలు కళ్ళారా చూస్తున్నారు, దేశంలోనే అత్యధిక కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ఆంధ్ర రాష్ట్రాన్ని వెతుక్కుంటూ వస్తున్నాయి అంటే అది మన విజనరీ నాయకుడు చంద్రన్న నాయకత్వ మీద ఉన్న నమ్మకం, రాజకీయ నాయకుడు కాకుండా ఒక బిజినెస్ మ్యాన్ ల పని చేస్తున్నారు, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా సేవ చేయడానికి ప్రజలు ఎన్నుకున్నారంటే ప్రజలకు చంద్రబాబు నాయుడు నాయకత్వం మీద నమ్మకం, రెండేళ్లలో దేశంలోనే 26 శాతం పెట్టుబడులు ఆంధ్ర రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది ప్రజల ముందుకు ప్రజల మధ్య మన




ప్రభుత్వం చేసిన అభివృద్ధినీ తెలియపరచాలి, రాయలసీమను రతనాలసీమగా తీర్చి దిద్దుతున్నారు మన చంద్రన్న లోకేష్ ఎన్నో కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి, కర్నూల్లో డ్రోన్ సిటీ, మడకశిరలో సోలార్ ప్లాంట్, పుట్టపర్తిలో పైలెట్ జట్, కడపలో స్టీల్ ప్లాంట్, చిత్తూరులో రాయల్ ఎన్ఫీల్డ్, ఇలా ఎన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు, రాష్ట్ర అభివృద్ధిని ఓర్చుకోలేక వైసీపీ (గొడ్డలి) పార్టీ నాయకులు డైవర్ట్ రాజకీయాలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారు, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమము అందిస్తున్నాము, అలాగే ఉద్యోగాలు సృష్టించాలంటే దేశంలోనే నంబర్ వన్ లీడర్ మన చంద్రన్న అని గౌరవ పడుతున్నాము అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, సంవత్సరానికి మూడు వంట సిలిండర్, వృద్ధులకు వితంతులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్, అన్న క్యాంటీన్ ఇలా సంక్షేమంతో పాటు మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో 24 లక్షల కోట్లు పెట్టుబడులు రెండు సంవత్సరశీలో వచ్చినాయి మూడు సంవత్సరంలో ఎంత పెట్టుబడి రావచ్చు ప్రజలకు తెలియజేయాలి, గొడ్డలి పార్టీ నాయకులు మన నాయకులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు, మనము ప్రజలతో మమేకమై త్వరలో వచ్చే స్థానిక ఎలక్షన్లో మన కూటమి నాయకులను గెలిపించుకోవాలని తెలిపినారు.

# మన భూమా - మన ధీమా

## కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు చాగలమర్రి, డి. వనిపెంట లో పర్యటించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ...



**చాగలమర్రి జులై 10 పల్లె వెలుగు :-** ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గ్రామంలోని నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు... ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కార చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే భూమా... ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రెస్ మీట్ కామెంట్స్ : డి. వనిపెంట లో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రెయిన్ల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేశాం.... రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లు, డ్రెయిన్ల పనులను ఈరోజు ప్రారంభించాం... గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం... గత ప్రభుత్వంలో చిన్న గ్రామాలకు నిధులు రావడం చాలా కష్టమయ్యేది... ఇప్పుడు ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు తీసుకువస్తున్నాం... గ్రామాల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రాధాన్యంగా పూర్తి చేస్తున్నాం... గతంలో గ్రామంలో ఒక్క రోడ్డు కూడా వేయలేని వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పుడు మాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది... నేను మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ గ్రామానికి వంతెన మంజూరు చేయించాం... మా ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తి కాగా, తర్వాత వచ్చిన ప్రభుత్వం ప్రారంభోత్సవం చేసింది... ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తాం... గ్రామంలో వంద శాతం రోడ్లు, కాలువల పనులు పూర్తి చేస్తాం. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటు పరిష్కరిస్తున్నాం... ప్రజలతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం కూడా మా బాధ్యత... వారి కుటుంబ పరిస్థితులు, ఇళ్లు, పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం... చిన్న గ్రామం, పెద్ద గ్రామం అనే తేడా లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం... ప్రజలు, పార్టీ కార్యకర్తల ఆశీర్వాదంతో మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాను...









# 99.97 శాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశాం.

- 74.18 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి.
- ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ ను నియమించుకోవాలి.
- కొత్తగా 134 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు.
- స్థల మార్పిడికి 45, పేరు మార్పులకు 13 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సమగ్ర సవరణ) ప్రక్రియలో భాగంగా 99.97 శాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని తిరిగి ఇచ్చిన ఫారాలను 74.18 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సమగ్ర సవరణ)పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు బిజెపి పార్టీ ప్రతినిధి కె.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎం.రామ్మోహన్, వైఎస్సార్సీసీపీ పార్టీ ప్రతినిధి సాయిరామ్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సమగ్ర సవరణ) ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. బిఎల్ఓ, బిఎల్ఎ సమన్వయంతో పని చేయడం ద్వారా ఓటర్లకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓటర్లకు మించి ఉండకూడదనే నిబంధనలో భాగంగా కొత్తగా 134 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1629 పోలింగ్ కేంద్రాలు ఉండడం జరిగిందని వాటిలో ఆళ్లగడ్డలో 298 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 14 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు (పోలింగ్ కేంద్రాల స్థల మార్పిడికి 9) మొత్తంగా 312 పోలింగ్ కేంద్రాలు అవుతాయని, శ్రీశైలంలో 226 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 13 కొత్త పోలింగ్ కేంద్రాలు చేయగా (స్థల మార్పిడికి 8, పేరు మార్పిడికి 5) మొత్తంగా 239 అవుతాయని, నందికొట్కూరులో 251 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 25 పోలింగ్ కేంద్రాలు చేయగా (స్థల మార్పిడికి 1, పేరు మార్పిడికి 2) మొత్తంగా 276 అవుతాయని, నంద్యాలలో 286 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 48 కొత్త పోలింగ్ కేంద్రాలు చేయగా (స్థల మార్పిడికి 20, పేరు మార్పిడికి 6) మొత్తంగా 334 అవుతాయని, బనగానపల్లెలో 277 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 29 కొత్త పోలింగ్ కేంద్రాలు చేయగా మొత్తంగా 306 అవుతాయని, డోన్ లో 291 పోలింగ్ కేంద్రాలు ఉండగా కొత్తగా 5 కొత్త పోలింగ్ కేంద్రాలు చేయగా (స్థల మార్పిడికి 7) మొత్తంగా 296 అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. అదే విధంగా ఏ ఒక్క పోలింగ్ కేంద్రాలు కూడా ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆళ్లగడ్డ మండల అభివృద్ధికి అధికారులు అందరూ కృషి చేయాలి

**ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి**




ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 10 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేయడంలో ఎంపీటీసీలు కలిసి అధికారులు చొరవ చూపాలన్నారు. తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు 14వ తేదీ లోపు ఎనుమరేషన్ పత్రంలో తమ వివరాలను పొందుపరిచి బిఎల్వోలకు తప్పనిసరిగా అందజేయాలని ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో భాగస్వాములు కావాలని ప్రజల అనుమానాలను నివృత్తి త్తి చేసేందుకు గ్రామాల్లోని సచివాలయాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని శని ఆదివారం కూడా ఈ కార్యక్రమం ఉంటుందని తాసిల్దార్ సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో రాఘవేంద్ర రాజు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పంచాయతీ అధికారులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు పై రైతులు అక్రమంగా ఉండాలని తెలిపారు విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.మండలంలోని విద్య, పశు వైద్యం, రోడ్లు ,వసతి గృహాలు, గృహ నిర్మాణ, ఐసిడిఎస్ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాసారి లక్ష్మీ నరసింహ ప్రసాదు, ఎంపీడీవో నూర్జహాన్ బేగం ,ఎంపీటీసీలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి హామీలు ఏమయ్యాయి..

- ప్రజలను మోసం చేశారు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే.ఆర్ మురహరి రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 10 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ మురహరి రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పనితీరుపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే, ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో కేవలం పైపై మెరుగులు అద్ది ప్రచారం చేసుకుంటున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు జరగడం లేదని విమర్శించారు. తనను నమ్ముకున్న సొంత పార్టీ కార్యకర్తలను కూడా ఎమ్మెల్యే దూరం పెట్టారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని మురహరి రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా వాటి పరిష్కారంపై ఎమ్మెల్యే చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, తమ నాయకుడిని "గొడ్డలి పార్టీ" అని విమర్శించడం సరికాదని పేర్కొంటూ, "గొడ్డలి పార్టీ మా పార్టీ కాదు... వెన్నుపోటు పార్టీ మీదే. ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పి ప్రజలను మోసం చేసింది మీరే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు కాకుండా కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. ప్రజల సమస్యలు వినే నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని, అభివృద్ధి పనులపై ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని మురహరి రెడ్డి డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు 15వేలు మారుతి నాయుడు ఆర్థిక సాయం

**మారుతి నాయుడు ను ఘనంగా సన్మానించిన నెట్టేకల్ ఎస్సీ యువకులు**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎస్సీ యువత నాయకుల ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి యువ నాయకులు మారుతి నాయుడు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహాయంగా 15వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. శుక్రవారం సాయంత్రం మారుతి నాయుడు కార్యాలయంలో యువకులంతా కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా మారుతి నాయుడుకు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్,రాముడు జీవరత్న, ఆనంద్, ప్రభు, ఖాదర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ విధేయుడే అని, అంబేద్కర్ ఆశయాల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన యువతకు సూచించారు. నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి సాయం చేయాలని తెలపడంతోనే తాను తన వంతుగా ఈ సహాయం అందించానని తెలిపారు. నెట్టేకల్ గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నర్సన్న, ఉసెని, బాలు, నాగరాజు, చిన్న నర్సప్ప యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.



# అహోబిలం వివాదం.. అఖిలప్రియ ఫైర్

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఆధారాలు తేల్చాలంటూ సవాల్ విసిరిన మాట ప్రకారమే ఎస్పీ ఆఫీసుకు చేరుకొని ఎస్పీ గారిని కలిసి అహోబిలం లో జరుగుతున్న అంశంపై ఎస్పీ గారితో చర్చించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు... చెప్పిన మాట




ప్రకారం ఎస్పీ కార్యాలయం వచ్చాం మరి సవాల్ స్వీకరించేందుకు ఎస్పీ ఆఫీసుకు గంగుల నాని ఎందుకు రాలేదు అంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. అహోబిలం లో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు విద్యుత్ లైట్లు డ్రైనేజీని అభివృద్ధి చేశామని అంతేకాక టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంస్థలలో దాదాపు 22 కోట్లతో టూరిజం అభివృద్ధి జరుగుతుందని అహోబిలం అభివృద్ధి పథంగా మేం చేస్తుంటే మాపైన బురద చల్లందుకే ఆధారం లేని అవాస్తవాలు మాట్లాడుతూ నిరూపించలేని అవాస్తవాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించుకునే తప్ప అహోబిలం నరసింహస్వామి భక్తులను మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ గంగుల నాని చేతకాని ఆరోపణలు చేస్తున్నానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అన్నారు... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ప్రెస్‌మీట్ జరిగిన రెండు రోజులకే సీఈఓ పార్థసారథిని మఠం బాధ్యతల నుంచి తొలగించిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అన్నారు. తలనీలాలను రాత్రి వేళల్లో రహస్యంగా తరలిస్తున్నారనే సమాచారం వచ్చిన రోజే పార్థసారథిని తొలగించారని పేర్కొన్నారు. తమిళనాడు సంస్థతో ఒప్పందం నిజంగానే ఉంటే అధికారికంగా తరలించాల్సింది గానీ, వ్యక్తిగత వాహనంలో మూటలు కట్టి తరలించడం ఎందుకని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు ప్రశ్నించారు. గంగుల బిజేంద్ర రెడ్డి చూపిస్తున్న ఒప్పందం నకిలీ (ఫేక్) ఒప్పందమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఆరోపించారు. సాక్షి పత్రికలో టెండర్లు వాయిదా పడ్డాయని వచ్చిన తర్వాత, కొత్త టెండర్లు లేకుండానే ఒప్పందం ఎలా జరిగిందని ప్రశ్నించారు. టెండర్లు పూర్తి కాకముందే తమిళనాడు సంస్థతో ఒప్పందం కుదరడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. సస్పెండ్ అయిన పార్థసారథి తలనీలాలను రాత్రి వేళల్లో తరలించడాన్ని గంగుల బిజేంద్ర రెడ్డి ఎందుకు సమర్థించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్థసారథి తప్పు చేయకపోతే మఠం యాజమాన్యం ఎందుకు తొలగించిందని ప్రశ్నించారు. మఠం ప్రభుత్వం ఆధీనంలో లేదని, కాబట్టి రాజకీయ ఒత్తిడితో తొలగించారనే ఆరోపణలకు ఆధారం లేదని పేర్కొన్నారు. పార్థసారథి అన్ని మీడియా సంస్థల ముందుకు రాకుండా కేవలం సాక్షి మీడియాతో మాత్రమే మాట్లాడటాన్ని ప్రశ్నించారు. పార్థసారథి మాట్లాడిన విషయాలకు మఠానికి సంబంధం లేదని మఠం వర్గాలు చెప్పినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు. పార్థసారథి తెలుగుదేశం పార్టీ నాయకులు, వైసీపీ నాయకులు, స్థానిక నాయకులపై కోర్టును ఆశ్రయించారని, అయినప్పటికీ వైసీపీ నాయకులు ఆ అంశంపై స్పందించలేదని విమర్శించారు. పార్థసారథిపై లుక్‌అవుట్ నోటీస్ ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అహోబిలం దేవస్థానంలో అవినీతి జరుగుతోందని తాను చాలా నెలలుగా చెబుతున్నప్పటికీ అప్పట్లో ఎవరూ స్పందించలేదని పేర్కొన్నారు.

# రెకమెండేషన్లతో సీట్లు కేటాయించే సంస్కృతి

- భారతీయజనతా పార్టి సిద్దాంతం కాదు
- జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 10 ఈ మధ్యకాలంలో కొంతమంది దురాశపరులు, అవకాశవాదులు ఎమ్మిగనూరు పట్టణంలో బిజెపి పార్టీతరఫున కౌన్సిలర్ సీట్లు ఇప్పిస్తామని వార్డు ఇంచార్జిలను మభ్యపెడుతున్నారని తెలిసింది. కానీ బిజెపి పార్టి జిల్లా అదిష్టానం మరియు రాష్ట్ర అదిష్టానం ఎవరయితే సమర్ధవంతంగా ఎలెక్షన్లలో నిలబడి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయో అలాంటి వారి రిపోర్టు పార్టి అంతర్గత సర్వే ద్వారా తీసుకున్న తరువాత అలాగే కూటమి దర్మం ఒప్పందాల ప్రకారం బిజెపి పార్టి అదిష్టానం తీర్మానం తీసుకుని కౌన్సిలరు సీట్లను కేటాయిస్తుందని తెలియచేశారు. కాబట్టి బిజెపి నాయకులు ఇలాంటి మోసపూరిత ఒప్పొందాలకు తలొగ్గకుండా, పార్టిలో వర్గభేదాలకు తావులేకుండా అందరు సమిష్టిగా కృషిచేసి తమతమ వార్డులలో బిజెపి పార్టి బలోపేతం చేసుకుని రానున్న స్తానిక ఎన్నికలలో ఎమ్మిగనూరు పట్టణంలో అఖండ విజయం సాధించి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బారతీయ జనతా పార్టి జండా రెపరెపలాడాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు. యావత్ దేశం గర్వించదగ్గ అభిమాన నేత ప్రదానమంత్రి వర్యులు నరేంద్ర మోడి 12 సంవత్సరాల సుపరిపాలనలో మన రాష్ట్రానికి ఎక్కువశాతం నిదులను కేటాయించడం జరిగింది అలాగే అన్ని కులాల అన్ని మతాల బడుగుబలహీన వర్గాలకు ఎన్నో పతకాలను అందించిన ఘనత మన నేత మోడి ది. ఆయన చేసిన ఎనలేని కృషిని ప్రజలలో తీసుకెళ్లవలసిన బాధ్యత మన అందరిమీద వుందని తెలియచేశారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపుగా 271 బూతులలో " ాx= " కార్యక్రమం జరుగుతోంది కానీ దీూా 2 లు ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చెయ్యాలని, అలాగే టౌన్ లో దాదాపుగా 82 బూత్ లు ఉండగా అందులో ఎవరుకూడా నిర్లక్షం చెయ్యకుండా ప్రతిఒక్క దీూా 2 లు " ాx= " కార్యక్రమాన్ని వేగవంతం చెయ్యాలని ఆలాగే చేసిన ప్రతికార్యక్రమాన్ని ఫొటోలతో పాటు సరళ్ ఆప్ లో అప్లోడ్ చెయ్యాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు. సరళ్ అప్ లో ఎలా అప్లోడ్ చెయ్యాలనేది పూర్తివివరాలకోసం ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర ని సంప్రదించవలసిందిగా తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com